# ఇ(ం)తిహాసం

డా॥సి.మృణాళిని



కినిగె

# ఇ(ం)తిహాస

## డా॥ సి. మృణాళిని

చినుకు పబ్లికేషన్స్,
గాంధీనగర్, విజయవాడ.

# INTHIHASAM

**Dr. C. Mrunalini**

**First Edition : November, 2012**

**Copies : 1,000**

**© Writer**

**Cover Design : Bapu**

**For Copies :**

**CHINUKU Publications, Vijayawada**

**Navodaya Book House, Hyderabad**

DTP, Title, Layout & Printing **:**

**CHINUKU Publications**,
27&28, 3rd Floor, Datta's Naya Bazaar,
Opp: Raj Yuvaraj Theaters, Gandhinagar,
Vijayawada- 520 003.
Ph: 0866-6640595; 98481 32208
editor_chinuku@yahoo.com

**Price : Rs. 250/-**

# ఎందుకు రాసానంటే...

‘ఇంతిహాసం’ అనే వ్యాస పరంపర ఆంధ్రజ్యోతి దినపత్రిక ‘నవ్య’ విభాగంలో ధారావాహికంగా ప్రచురింపబడింది. అసలు అవి నేను రాయాలనుకుని రాసిన వ్యాసాలు కావు. ‘నవ్య’ నిర్వాహకురాలు వేమన వసంతలక్ష్మి పురాణాల్లో స్త్రీల గురించి ఏదైనా శీర్షిక రాస్తావా అని అడిగింది. ఆమె అడగడానికి ప్రేరణ ఆంధ్రజ్యోతి సంపాదకులు వేమూరి రాధాకృష్ణ గారి సూచన. పూర్తి అకడమిక్‌గా కాకుండా, ఏ ఉద్యమ భావజాలమూ అతిగా కనిపించకుండా కేవలం పాఠకులకు ఆ స్త్రీ పాత్రలు ఏమిటో పరిచయం చేయడం వాళ్ళు నా నుంచి ఆశిస్తున్న ప్రణాళిక అని వసంతలక్ష్మితో సంభాషణ వల్ల తేటతెల్లమైంది. అప్పటికే పురాణాల గురించి స్త్రీవాద దృక్పథాలతో తిరగరాయడం జరిగాయి, ఇంకా జరుగుతున్నాయి. పురాణ స్త్రీల పాత్రలతో వివిధ భావజాలాలకు సంబంధించి వారి కలం నుంచి వెలువడ్డ కథలు నవలలు కూడా ప్రచారంలో ఉన్నాయి.

ఈ నేపథ్యంలో నేను ఎలాంటి ప్రణాళికతో రాయాలన్న ప్రశ్న ఎదురయింది. విమర్శ గానీ, పునః సృజన గానీ ఆయా గ్రంథాల్లోని అసలు విషయానికి, కవి రాసిన దానికి కట్టుబడివుండవలసిన అవసరం లేదు. తిరగరాసేవాళ్ళు అదే పాత్రలను తీసుకుని తమకు నచ్చిన విధంగా రాసుకుంటారు. ఒక్కోసారి ఆయా పాత్రల మౌలిక స్వరూప స్వభావాలను కూడ మార్చేస్తారు. 'కవయః నిరంకుశః' కనక దాన్ని ఎవరూ తప్పుపట్టలేరు. ఇకపోతే, రామాయణ, భారతాలు క్లాసిక్స్. పైగా, అవి కేవలం వాచకాలు కావు; మన సంప్రదాయాలు. అంటే వాటికి అన్ని యుగాల్లోనూ చలామణీ ఉంటుంది. వాటిని గురించి ఎవరికి తోచినట్లు వాళ్ళు ఆలోచించే హక్కు ఉంటుంది. సంప్రదాయం ఎలా నిరంతర మార్పుకు లోనవుతూ ఉంటుందో, ఎలా ప్రతి ఒక్కరికీ దాన్ని అనుసరించడానికీ, అనుసరించకపోవడానికీ, లేదా తనకు తోచినట్లు వ్యాఖ్యానించుకోవడానికీ అవకాశం ఉంటుందో, అలాగే ఈ రెండు గ్రంథాలు ప్రతి యుగంలోనూ, ప్రతి సమాజంలోనూ ఒక్కొక్కరికీ ఒక్కొక్కలా కనిపిస్తాయి. నన్నయ 'ధర్మతత్వజ్ఞులు ధర్మశాస్త్రంబని...' ఇత్యాదిగా చెప్పినట్టు, వీటి మీద ఎవరికీ పేటెంటులేదు. అందుకే నిర్దిష్ట భావజాలానికి చెందిన విమర్శకులు తమ కొలమానాలకు సరిపడే అంశాలను మాత్రమే ఉల్లేఖించి, ఆ పాత్రల గురించి చెప్పదలచుకున్నది మాత్రమే చెప్తారు. దానికి కూడ మన పాఠకలోకంలో ఆమోద ముద్ర లభిస్తుంది. హేతువాదులు, మార్కిస్టులు, స్త్రీవాదులు, దళితవాదులు – ఎవరూ కూడ రామాయణ భారతాలను స్పృశించకుండ లేరు. వాటిని తమ కోణం నుంచి వ్యాఖానించారే తప్ప వాటిని విస్మరించలేకపోయారు. అందుకే ఇవి రెండూ క్లాసిక్స్ అనడం; అందరికీ వాటిని తమకు తోచిన విధంగా మార్చుకునే హక్కు ఉందని అనడం.

అలాంటప్పుడు నేనెన్నుకున్న మార్గం యథాతథంగా ఆయా పురాణేతిహాసాల్లో ఉన్న పాత్రలను పరిచయం చేయడం. ఇలా

వాచకం ఆధారంగా ఆయా పాత్రల చిత్రణ, వారి స్వరూపం, స్వభావం యథాతథంగా చూపిస్తూ, కేవలం అంతర్గత సాక్ష్యాల ఆధారంగానే వ్యాఖ్యానించడం వల్ల పెద్ద ప్రయోజనం లేదని కొందరు అనుకోవచ్చు. ఏదో ఒక సిద్ధాంత ప్రాతిపదికపైన, నిర్దిష్ట భావజాలం పునాదిగా చూడని రచన వ్యర్థమని భావించేవాళ్ళు ఉండవచ్చు. దీనివల్ల వారు ఆశించిన ప్రయోజనం ఉన్నా లేకపోయినా, పైన పేర్కొన్న రెండు రకాల రచనలనూ, అంటే పునఃసృజననూ, నిబద్ధ విమర్శనూ అర్థం చేసుకోవడానికి కనీసం ముడిసరుకైనా ఈ రకమైన వ్యాసాల ద్వారా లభిస్తుందని నాకనిపించింది. అంతే కాదు; ఈ గ్రంథాల వైశిష్ట్యం ఏమిటంటే, వాటిలోనే వాటి విమర్శ కూడ ఉంటుంది. ముఖ్యంగా మహాభారతంలో ఒక పాత్ర మీద మనం ఏ విమర్శా చేయనక్కరలేదు; అందులోని ఇతర పాత్రలే ఆ పని కూడ చేస్తాయి. నిజానికి వీటిని జాగ్రత్తగానూ, లోతుగానూ చదివితే, వాటి విమర్శ అవే చేసుకున్నట్టు అర్థమవుతుంది. అదే బహుశా వాటిని మనకు అంత ఆకర్షణీయం చేసాయి.

ఇలాంటి ప్రణాళిక ఎవరికైనా నచ్చుతుందా అనే మీమాంసలో నేనుండగా, ఆశ్చర్యకరంగా ఈ ప్రణాళిక సంపాదకులకే కాదు; పాఠకులకు కూడ నచ్చింది. (కాకపోతే, తోటి విమర్శకులు కొందరికి నచ్చలేదు) కనక, ఇది నిరాఘాటంగా 32 పాత్రల పరిచయం వరకూ కొనసాగింది. ఏ రచనైనా 'ఇంకా ఎందుకు రాస్తోంది?' అనేంతవరకూ కాక 'ఇంకొన్ని వారాలు రాస్తే బాగుండు' అనుకునే సమయంలోనే ఆపేయడం నా జీవనతత్వం కనక, ఎన్నికల వార్తల రూపంలో 'ఆంధ్రజ్యోతి' వారికి స్వల్ప అవాంతరం రాగానే దీన్ని మానేశాను.

ఇప్పుడు 'చినుకు' ప్రచురణల సంస్థ వారు దీన్ని గ్రంథరూపంలో తీసుకువస్తామని నన్ను కోరగానే వసంతలక్ష్మి మళ్ళీ చొరవ తీసుకుని 'ఇంతమందిని గురించి రాసావు గానీ, కథానాయికలైన 'సీత', 'ద్రౌపది' గురించి రాయలేదు కనక, వాళ్ళను

కూడ పుస్తకంలో చేరిస్తే బాగుంటుందని' సలహా యిచ్చింది. ఇప్పటికే చాలా మంది అత్యుత్సాహంతో నానా రకాలుగా చిత్రించేసిన సీతను, ద్రౌపదిని గురించి మళ్ళీ రాయడం ఇష్టం లేకే వదిలేశాను. కానీ ఇప్పుడు తప్పని సరై ఆమె సలహాను పాటించాను. కానీ వీళ్ళిద్దరికీ న్యాయం చేయడం కష్టమే అని అర్థమైంది.

ఈ వ్యాసాలు రాసేటప్పుడు మొదట్లో సుప్రసిద్ధులైన ఓ 15 మంది పేర్లు అనుకుని, వాళ్ళను పరిచయం చేద్దామనుకున్నాను గానీ, ఎక్కువ మందికి తెలీని విశేషమైన కొన్ని పాత్రలను కూడ పరిచయం చేస్తే బాగుంటుందని అనిపించింది. దాని ఫలితమే దేవీభాగవతంలో 'శశికళ' ప్రతీకాత్మకమైన 'మృత్యువు', రామాయణంలో 'సుమిత్ర', అప్సరసల్లో 'రంభ', మునిపత్నుల్లో అనసూయ, ఇంకా రతీదేవి, రాక్షస స్త్రీలు, దళిత స్త్రీలు... ఇలాంటి పాత్రలు.

ఈ వ్యాసాలలో చాలాసార్లు చెప్పినట్లు, పురాణేతిహాసాలు పాత్ర ప్రధానాలు కావు. వాటిలో ధర్మబోధ ప్రధానం (ఆ ధర్మాన్ని మనం ఈనాడు ధర్మంగా అంగీకరిస్తామా లేదా అన్నది వేరే విషయం). ధర్మాధర్మాల సంఘర్షణ, ఆదర్శమానవ చిత్రీకరణ, మానవ జీవితం వెనక ఉన్న ఆధ్యాత్మిక భావనలు, భక్తితత్వం – ఇవన్నీ ప్రధానం. వాటికి కథలు ఒక నెపం మాత్రమే. పాత్రలు సంకేతాలు మాత్రమే. కనక, ఒక్కోసారి కొన్ని పాత్రలు హఠాత్తుగా వచ్చి, అసంపూర్ణంగా మిగిలిపోయినట్లు అనిపించవచ్చు. అతి విస్తృతమైన భూమిక నేపథ్యంగా నడిచే పురాణేతిహాసాల్లో పాత్రలన్నింటికీ ఎవరి కర్తవ్యాలు వాళ్ళకుంటాయి. అవన్నీ ఏదో ఒక ప్రయోజనం కోసం వచ్చినవే. ఈ పరిధుల్లోంచి చూసినా వాటిలో ఒక వ్యక్తిత్వం తళుకులీనుతూ ఉంటుంది. అందుకే వారిని సృష్టించిన కారణాన్నీ, వారి వ్యక్తిత్వాన్నీ రెండింటినీ గుర్తుంచుకుని వాళ్ళను అర్థం చేసుకోవలసివుంటుంది.

వ్యాసరూపంలో ప్రచురితమౌతున్నప్పుడే వచ్చిన

ప్రతిస్పందనలు అనేకం. ముఖ్యంగా మండోదరి, తార, శశికళ, గాంధారి, మృత్యువు, రంభ చాలా మందికి నచ్చాయి. ఈ వ్యాసాల లక్ష్య పాఠకులు ప్రధానంగా సాహిత్యేతరులే కానీ, పండితులు కారు. సాహిత్య పరులకు కూడ ఇవి ఉపయోగపడితే (గరికపాటి నరసింహారావు గారు వంటి పురాణాలు చదువుకున్న వారికి కూడ ఇందులో ఏదో మేలిమి కనిపించడం నేనూహించని విశేషమే) వారు వీటిని ఉపయోగించుకోగలిగితే సంతోషమే. ఇప్పుడు పరిచయం చేస్తున్నవి మహాసముద్రంలో ఓ చెంబెడు నీళ్ళే. మన ప్రాచీన సాహిత్యంలో ఇంకా పరిచయం చేసుకోవాల్సిన వ్యక్తులెందరో ఉన్నారు.

ఈ రచన కోసం అష్టాదశపురాణాల్లో కొన్నింటిని, కవిత్రయం భారతాన్ని వాల్మీకి రామాయణాన్ని స్థూలంగానైనా చదివే అవసరం, అవకాశం ఏర్పడ్డం అన్నిటికంటే నాకు సంతోషం కలిగించిన విషయం. ఇది రాసే అవసరం లేకపోతే అవన్నీ ఎప్పుడు చదివేదాన్నో తెలీదు. మనం ఏమీ లేదనుకున్న సాహిత్యంలో ఎంత ఉందో తెలుసుకోవడం ఒక మంచి అనుభవం. ఇంకా చదవాల్సింది ఎంత ఉందో కూడ తెలియడం ఇంకా మంచి అనుభవం. ఈ అవకాశాలు కల్పించిన 'ఆంధ్రజ్యోతి' పత్రికవారికీ, ముఖ్యంగా వసంతలక్ష్మికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్యంగా ఈ శీర్షికకు 'ఇంతిహాసం' అనే ఉచితమైన నామం సూచించినందుకు 'ఆంధ్రజ్యోతి' వారికి నా ధన్యవాదాలు. అలాగే 'ఆంధ్రజ్యోతి' లో ప్రచురితమౌతున్నప్పుడు, పుస్తకరూపంలో వస్తున్నప్పుడూ విసుగులేకుండా బొమ్మలు వేసిన పినిశెట్టి గారికి అనేక కృతజ్ఞతలు.

అన్నిటికంటే ముఖ్యంగా, పుస్తకం చూడగానే చదవాలనిపించేలా ఉండాలంటే కవర్ పేజి అందంగా ఉండాలి. ముఖద్వారం బాగుంటేనే లోనికి వెళ్ళాలనిపిస్తుంది. బాపుగారు బొమ్మ వేశారా ఇక తొంగిచూడకుండా ఉండలేరన్న ధీమా కలుగుతుంది. ముచ్చటగా మూడోసారి కూడా నా పుస్తకానికి (తగున

కోమలిగాంధారం, తాంబూలం తర్వాత) అర్థవంతమైన ముఖచిత్రం వేసిన బాపుగారికి ఎంతో కృతజ్ఞురాలిని.

మరీ ముఖ్యంగా, ఎవరి పుస్తకాలు వాళ్ళే వేసుకోవలసిన తెలుగు సాహిత్య దౌర్భాగ్య స్థితిలో ఈ వ్యాసాలను ప్రచురించడానికి ముందుకు వచ్చిన 'చినుకు' పత్రికాధినేత నండూరి రాజగోపాల్ గారికి అనేక ధన్యవాదాలు.

**మృణాళిని**

10.11.2012

# అంకితం...



ఏ దేశంలో ఉన్నా, ఏ దశలో ఉన్నా, ఏ వేళయినా, రోజు మార్చి రోజు ఫోన్ చేసి 'దోస్త్' అంటూ పలకరించేది.

ఏ వ్యాసం రాసినా, ఏ సదస్సు పత్రం రాయబోయినా, నాకు చూపించందే నిలవలేకపోయేది. 'నేను జానపదంలో, నువ్వు ఆధునిక వచనంలో పడి కొట్టుకుపోతున్నాం. పురాణాలను ఇద్దరం కలిసి మళ్ళీ చదువుదాం, దోస్త్' అని ఆశపడేది.

అన్నీ చెప్పి అకాల మృత్యువాత పడి అంతర్ధానమై పోయింది.

నాకు చెప్పకుండా చేసిన ఆ ఒక్క పనికి శ్రీలక్ష్మిని ఎలా క్షమించాలో తెలీక 'ఇంతిహాసాన్ని' అంకితం ఇస్తున్నాను.

మృణాళిని

10.11.2012

# ఇలా....


| | | |
|---|---|---|
| 1. | సత్యవతి | 13 |
| 2. | అంబ | 19 |
| 3. | కుంతీదేవి | 25 |
| 4. | గాంధారి | 37 |
| 5. | సీత | 43 |
| 6. | శకుంతల | 55 |
| 7. | మదాలస | 63 |
| 8. | అనసూయ | 69 |
| 9. | ద్రౌపది | 75 |
| 10. | సుభద్ర | 89 |
| 11. | దమయంతి | 95 |
| 12. | దేవయాని | 103 |
| 13. | అయ్యలగన్న అమ్మలు | 109 |
| 14. | రుక్మిణి | 115 |
| 15. | మండోదరి | 121 |

| | | |
|---|---|---|
| 16. | తార | **127** |
| 17. | మంథర | **133** |
| 18. | శూర్పణఖ | **139** |
| 19. | రాక్షస స్త్రీలు | **145** |
| 20. | కౌసల్య | **151** |
| 21. | సుమిత్ర | **155** |
| 22. | సుకన్య | **159** |
| 23. | సత్యభామ | **163** |
| 24. | రాధ | **169** |
| 25. | రతీదేవి | **175** |
| 26. | ఊర్వశి | **181** |
| 27. | రంభ | **187** |
| 28. | శశికళ | **193** |
| 29. | మృత్యువు | **199** |
| 30. | సుధేష్ణ | **205** |
| 31. | మానసాదేవి | **211** |
| 32. | పార్వతి | **215** |
| 33. | పురాణాల్లో తల్లులు | **221** |



# సత్యవతి

పురాణ కథల్లో స్త్రీ పాత్రలు నిమిత్త మాత్రాలుగా కనిపించవచ్చుగానీ అసలు కథా కారకులు, కథను నడిపేవారు ఎక్కువగా వీరే. అందుకే తిరుపతి వెంకటకవులు తమ 'పాండవ జననము' నాటకంలో అన్నారు

'పేరు పురుషులకు దారసించునె కాని
కార్య నిర్వహణము కామినులది
వెన్నెలయె జగంబు వెలయింపవలె గాని
చంద్రుడేమి సేయు? జలజనయన'

అలా మహాభారత కథ పూర్వభాగంలో వెన్నెలలు వెలయించినవారు గంగ, సత్యవతి. వీరిద్దరికీ ఉన్న ప్రాముఖ్యం, కథాపరంగ చూస్తే, వారి సంతానానికి సంబంధించింది. భారతకథకు, తన వ్యక్తిత్వం వల్ల, తన సంకల్పబలంవల్ల, అత్యంత ముఖ్యుడైన వ్యక్తి భీష్ముడు. అతని తల్లి గంగ. భారత కథారచన చేసింది వ్యాసుడు. అలాగే,

తమ వ్యక్తిత్వలేమివల్ల కథకు అత్యంత ముఖ్యులైన వారు విచిత్రవీర్యుడు, చిత్రాంగదుడు. ఈ ముగ్గురి తల్లి సత్యవతి. వీళ్లిద్దరికీ వేర్వేరు కాలాల్లో భర్త శంతనుడు. వీరిద్దరూ ఏటికి ఎదురీదిన వారు కారు. చాలా విషయాల్లో ప్రవాహంతో పాటు కొట్టుకుపోయిన వారే. ముఖ్యంగా సత్యవతి అప్పటికి అనూచానంగా వస్తున్న విశ్వాసాలనే నమ్ముకున్న స్త్రీ. అంటే స్త్రీలు తమ సంతానం ద్వారా వంశాలను నిలిపే నిమిత్తమాత్రులని అంగీకరించింది. అలా కురువంశాన్ని నిలబెట్టడమే తన కర్తవ్యమని భావించింది. కాకపోతే తన లక్ష్యాన్ని ఎలా సాధించుకోవాలో స్పష్టంగా తెలిసి, దానికే తన శక్తియుక్తులను ప్రయోగించింది. పురాణాల్లో ప్రతి స్త్రీకి నిర్దిష్టమైన, క్రియాశీలకమైన పాత్ర ఉంటుంది. ఆ పాత్రను నిర్వహించిన తర్వాత వారి ప్రస్తావన మరి కనిపించదు. అలాంటి వారిలో ముఖ్యురాలు సత్యవతి. సత్యవతి పూర్వజన్మలో కొలను. గంగ నది. బహుశా శంతనుడికి జలంతో సాన్నిహిత్యం ఎక్కువేమో. ఇద్దరు భార్యలూ ఆ అంశగలవాళ్లే లభించారు. ముఖ్యంగా సత్యవతి గురించి చెప్పుకోవాలంటే..

**తనకేం కావాలో తెలుసు :**

మహాభారత కథకు బీజం వేసిన స్త్రీ. ఈమెకు మూడు పేర్లు. సత్యవతి, మత్స్యగంధి, యోజన గంధి. మొదటి పేరు మత్స్యగంధి. దాశరాజు పుత్రి అయిన ఈమె మొదటి జన్మలో కొలనుగా ఉన్నప్పుడు శాపం పొంది, చేప కడుపున పుడుతుంది. దాశరాజు పెంచుకుంటాడు. చేప కడుపున పుట్టడం వల్ల వొళ్లంతా చేప కంపు కొట్టేది. అలాంటి ఈమె పడవ నడుపుకుంటూ, కన్యకావ్రతం చేసుకుంటూ, తండ్రి ఆజ్ఞమీద గుట్టుగా జీవితం గడుపుతూంటుంది. అయితే ఒకరోజు పరాశరముని కంట పడుతుంది. అతను తన కోరిక చెప్పగానే వాటిని మన్నించడానికి షరతులు పెడుతుంది. ముందుగా తన శరీరాన్ని చేపల కంపు నుంచి విముక్తం చేయాలి.

అలాగే ఆమెకు సుగంధం శరీర సహజగంధం అయ్యేట్టు వరమిస్తాడు పరాశరుడు. అందుకే యోజన గంధి అవుతుంది. అలా తన శరీరాన్ని సుగంధభరితం చేసుకుంది. తర్వాత ఇంకో షరతు పెడుతుంది. తండ్రి తనను కన్యకావ్రతం చేయమన్నాడు కనక, పరాశరునితో సంగమించినా తన కన్యాత్వం పోకూడదని. దానికి కూడా అంగీకరిస్తాడు పరాశరుడు. వీరిద్దరికీ సద్యోయవ్వనుడిగా పుట్టిన వ్యాసుడు వేదాలను, భారతాన్ని రచించాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1361**

* * *